
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 24 జులై 2024



## రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ విధి విధానాల్లో రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు.ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ చరిత్రలో ఏప్రభుత్వం చేయని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఆయన ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ చేయటం హర్షించదగ్గ విషయమేనని దానికి రైతు సంఘం స్వాగతిస్తు ందన్నారు.ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాదుని,జీవో సవరించి అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు.ఆహార భద్రత కార్డు నిబంధనలతో రైతు రుణమాఫీ అందక ఎంతో మంది రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.రుణమాఫీ అమల విషయంలో రేషన్ కార్డు నిబంధనను తొలగించాలని జిల్లా ముగ్గురు మంత్రుల సమక్షంలో చెప్పామన్నారు.

2

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మండలంలోని మీనవోలు గ్రామం నాలెడ్జి సెంటర్ లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. వ్యాపారం ఎక్కువ కాలం కొనసాగేలా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలన్నారు.

5

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..

### బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు :

### మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు

**బోనకల్,జూలై 23,ప్రజాజ్యోతి:**



తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎం పీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కిందినీ,కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నరేంద్ర మోడీ మొండి చేయి చూపించారనీ మండల కాంగ్రెస్ నాయకులు,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్‌కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలనీ ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు తమకు బాధలేదనీ సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటుమని అన్నారు.కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధా కరమని అన్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ..తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదనీ ఎద్దేవా చేశారు.తెలంగాణ కు గాడిద గుడ్డే అన్న చందంగా కేటా యింపులు ఉన్నాయని కర్నాటి రామ కోటేశ్వరరావు కేంద్ర ప్రభు త్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రధాని మోదీకి ఆదాని,అంబానీల మీద ఉన్న ప్రేమ తెలంగాణా పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని బదులిచ్చారు.

## ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వార్షికోత్సవం



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవం వేడుకను (టి జే ఏ) జిల్లా అధ్యక్షులు గంగారపు నాగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి టి జే ఏ జిల్లా నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియే షన్ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఇలాంటి వార్షికోత్సవములు మునుముందు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు.

# రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలి.

## కౌలు రైతులకు రుణమాఫీ వర్తింపచేయాలి.

## విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్.



ముదిగొండ జూలై 23(ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ విధి విధానాల్లో రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు.ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ చరిత్రలో ఏప్రభుత్వం చేయని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఆయన ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ చేయటం హర్షించదగ్గ విషయమేనని దానికి రైతు సంఘం స్వాగతిస్తు ందన్నారు.ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాదుని,జీవో సవరించి అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు.ఆహార భద్రత కార్డు నిబంధనలతో రైతు రుణమాఫీ అందక ఎంతో మంది రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.రుణమాఫీ అమల విషయంలో రేషన్ కార్డు నిబంధనను తొలగించాలని జిల్లా ముగ్గురు మంత్రుల సమక్షంలో చెప్పామన్నారు.జిల్లాలో ఐదున్నర లక్షల మంది రైతులు ఉన్నారని, 57,375 మంది రైతులకు రుణమాఫీ జరిగిందంటున్నారు.జిల్లాలో రెండు లక్షల రుణమాఫీ అయ్యే,అర్హులందరి లిస్టును బ్యాంకుల, సొసైటీ,గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేయాలన్నారు.రుణమాఫీ అర్హుల లిస్టు రైతుల ముందు ఉంచటం వలన రైతులు రుణమాఫీకి అర్హులమనే,భావన రైతుల్లో ఉండి ఆందోళన చెంద కుండా ఉంటారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా నే,ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన నేతలు,ధరణినే ప్రతిపా దకగా తీసుకుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసి,కొ ద్దిమందికె రుణమాఫీ చేయాలని చూస్తుందని ఆయన విమర్శి ంచారు.ప్రభుత్వము ద్వంద ప్రకటనలు మానుకొని,ధరణి పాస్ పుస్తకం, రేషన్ కార్డు లేకపోయినా రైతులతోపాటు,కౌలు రైతులకు కూడా రుణమా ఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కు మొండి చెయ్యి చూపే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరో పించారు.అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదో,రాష్ట్రవ్యాప్తంగా రైతులను సమీకరించి రైతు సంఘం ద్వారా ఆందోళన నిర్వహిస్తామని మాదినేని రమేష్ హెచ్చరిం చారు.ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తా మన్నారు .ఈవి లేకరుల సమా వేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్ర సాద్,మండల నాయకులు పయ్యావుల పుల్లయ్య(రామనాథం)తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులందరి రుణమాఫీ చేయాలి.

## బ్యాంకు అధికారులకు సీపీఐ(ఎం) వినతి.



కారేపల్లి, జులై 23, ప్రజా జ్యోతి : కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనిడిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు మంగళవారం సింగరేణి మండల పరిధిలోని బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. పట్టాపాస్ బుక్ లేవని, పీఎం కిసాన్ డేటా ఆధారంగా అంటూ రుణమాఫీలో కోతలు పెట్టటాన్ని రైతులు నిరసించారు. రైతుల ఆవేదనను బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేధించాలని కోరారు. ఈసంధర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పి షరతుల పేరుతో లబ్ధిదారుల కోత విధించటం సరికాదన్నారు. మ్యానువల్ పహాణీలపై రుణాలు తీసుకోని వాటిని రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారని వారికి అన్యాయం చేయటం మంచిదికాదన్నారు. కారేపల్లి సోసైటీలో 961 మంది రైతులు పట్టా పాస్ బుక్ లేకుండా ఉన్నారని వారికి 3.18 లక్షలు మాఫీ కావల్సి ఉందన్నారు. 2011 సంవత్సరం నుండి జూన్ 30 2024 వరకు రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి పట్టాతో సంబంధం లేకుండా మాఫీ చేయాలని లేకుండా రైతులను సమీకరించి అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, రేగళ్ల మంగయ్య, కల్తీ భద్రయ్య, దాసరి మల్లయ్య, కరకపల్లి రాయమల్లు, మాలోత్ బాలు, బీ.రాంబాబు, వాంకుడోత వీరన్న, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి-

## అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్







ఖమ్మం ప్రతినిధి జూలై 23 ప్రజా జ్యోతి.: వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యాధికారులు, సిబ్బంది హాజరు పట్టికలోని వివరాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ అందుబాటులో లేని మందులను వెంటనే తెప్పించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం సేకరిస్తున్న నమూనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ వైద్యాధికారులను హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి... వైస్ ఎంపీపీ.. దాసరి.



సత్తుపల్లి జులై23 ప్రజా జ్యోతి .ఆర్ సి. : గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గంగారం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ టైఫాయిడ్, వంటి విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కాచి వడపోసిన నీటిని త్రాగాలని, ఆరోగ్య ఏమాత్రం ఇబ్బందిగా ఉన్న వెంటనే హాస్పిటల్ కి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిదాపుకు చేరవని, గంగారం ప్రజలందరికీ అండగా ఉంటానని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటానని అన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిది...



సత్తుపల్లి జులై23 ప్రజా జ్యోతి ఆర్ సి.: నిరుపేదలకు అండగా సీఎం సహాయనిది తోడ్పడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇటీవల ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని నిరుపేదల అయిన వారు సీఎం సహాయ నిధి నుండి చెక్కులు రావడంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు ఎంతో అండగా ఉంటుందని ఇలాంటి పథకాలు ఉండటం వల్ల నిరు పేదలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, మేకా సతీష్ రెడ్డి , దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, కనుమత రెడ్డి కేశవరెడ్డి, దేశి రెడ్డి వెంకట్రామిరెడ్డి, దేశి రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోలికి పోగు రాదా తదితరులున్నారు.

# సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో చేనేత హస్తకళ క్రాఫ్ట్ మేళ




సత్తుపల్లి, జులై 23 :( ప్రజా జ్యోతి ) : సత్తుపల్లి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేనేత హస్తకళ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో వివిధ రాష్ట్ర ఆచారాలకు చెందిన హస్తకళ, చేనేత, చెక్క బొమ్మలు, పింగాణి వస్తువులు ఈ ప్రదర్శనలో ఉంచారు. అతి తక్కువ ధరలకే అమ్మకాలు అన్ని రకాల వస్తువులు ఒకే వేదికగా అమ్మకాలు జరపడం చూపారులను ఆకట్టుకుంటుంది. నెలరోజులపాటు ఈ క్రాఫ్ట్ బజార్ సత్తుపల్లి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటుందని క్రాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్అశోక్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన నచ్చి కాంగ్రెస్ లో చేరాం.

**ఎంపీపీ శకుంతలా కిషోర్ దంపతులు.**



కారేపల్లి, జులై 2,3 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన నచ్చి, తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని సింగరేణి మండల ఎంపీపీ మాళోత్ శకుంతల, చీమలపాడు మాజీ సర్పంచ్ మాళోత్ కిషోర్ దంపతులు అన్నారు. చీమలపాడు లోని వారి స్వగృహంలో మంగళవారం మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తోందని, అది తమకు నచ్చి పార్టీలో చేరామన్నారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని, అభివృద్ధి ,సంక్షేమమే రెండు కళ్ళుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హయాంలో నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతోందని కొనియాడారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్





ఖమ్మం ప్రతినిధి జూలై 23 ప్రజా జ్యోతి. : మంగళవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తిరుమలాయపాలెం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ బయట, లోపల అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించి తగు సూచనలు చేశారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

# మ్యానువల్ పహాణి రైతులకు రుణమాఫీ చేయాలి.

## కరేపల్లి సోసైటీ పాలకవర్గ తీర్మానం.



కారేపల్లి, జులై 23, ప్రజా జ్యోతి : పట్టాపాసు బుక్ తో సంబంధం లేకుండా మ్యానువల్ పహాణి, ఈ సేవా పహాణీలపై రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ2024 పథకం వర్తింప చేయాలని కారేపల్లి సహకార సంఘం పాలక వర్గం తీర్మానం చేసింది. మంగళవారం సోసైటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘంలో రుణాలు పొందిన రైతులు 3790 మందికి రూ. 19.27 కోట్లకు రుణమాఫీ కోసం ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. వీరిలోరూ.లక్ష లోపు రుణాలు ఉండి, భూమి పట్టా పాస్ బుక్ ఉన్న 668 మంది రైతు కుటుంబాలకు రూ.2.06 కోట్లు మాఫీ జరిగిందని వాటిని వారి రుణా ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. భూమి పట్టా పాస్ లేక పోవటంతో కారేపల్లి సోసైటీలో రూ.లక్ష లోపుఉన్న రైతులు 870 మందికి 1.90 కోట్లు రుణమాఫీ ఆగిపోయిందన్నారు. వీరికి రుణమాఫీ చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ద్వారా ప్రభుత్వానికి నివేధించటం జరిగిందన్నారు.సింగరేణి మండలంలో గిరిజనేతర పేదలు తరతరాలుగా భూమి సాగు చేస్తూ నివసిస్తున్నారన్నారు. గిరిజనేతర మరియు గిరిజన పేద రైతులకు సరైన చైతన్యం లేక పోవటం, ధరణి సాంకేతిక సమస్యలతో 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ చేపట్టిన భూముల అన్లైన్ నమోదు పక్రియలో వీరి సాగు భూములు ధరణిలో నమోదు కాలేదని తెలిపారు. అప్పటి ప్రభుత్వం స్వీకరించిన సాధాబైనామా దరఖాస్తుల స్వీకరణలో సైతం పట్టాకాని రైతులు దరఖాస్తులు చేసి ఉన్నారన్నారు. వీరికి రుణమాఫీలో న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సరట్ల రోషయ్య, డేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇంచార్జి గా బాలు నాయక్.



కారేపల్లి, జూలై 23, ప్రజా జ్యోతి:లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కోఆర్డినేటర్) రమేష్ జాదవ్ గుగులోత్ జాతి వేదికలో భద్రాద్రి జోనల్ (మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) ల ఇంచార్జి బాధ్యతలు సింగరేణి మండలానికి చెందినబాణోత్ బాలు నాయక్ కు ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాధ్యతల నియామక పత్రాన్ని రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ జాదవ్ మంగళవారం మూడు జిల్లాల ఇన్చార్జి బాలు నాయక్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా లైవ్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు భద్రాద్రి జోనల్ ఇన్చార్జిగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో మూడు జిల్లాల బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ జాదవ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్, వివిధ హెూదాలో ఉన్న రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని ఉన్న మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అత్యధికముగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాష గా గుర్తించాలని, దేశంలోనే లంబాడి భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు.లంబాడీలు జరుపుకునే గోర్, ధర్మ పండగలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత భాగస్వాములు అవ్వడం పై అవగాహన కలిగించి వారిని జాతి పునర్నిర్మాణం లో బాగాస్వాములను చేసే విధంగా జిల్లా,నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జిలు బాధ్యతలు చేపట్టాలని కోరారు. భద్రాద్రి జోనల్ లంబాడిల ఐక్యవేదిక ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు జిల్లా, నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు,నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు..

# సింగరేణి శైలో బంకర్ అవినీతి కట్టడం.

## సింగరేణి,సమంత సంస్థల ఆధ్వర్యంలో 400 కోట్ల అక్రమ నిర్మాణం...

## నాణ్యత పై విచారణజరిపించాలి... ఏఐటీయూసీ నాయకుల డిమాండ్....




సత్తుపల్లి,జులై 23 ( ప్రజాజ్యోతి ) సత్తుపల్లి ఉపరితల గనుల నుండి కొత్తగూడెం బొగ్గు తరలించడానికి ఏర్పాటుచేసిన శైలో బంకర్ నిర్మాణం అక్రమాలకు నిలయమని సింగరేణి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజకుమార్ అన్నారు. జెవిఆర్ ఓసి ప్లాంట్ ఇంచార్జ్ డివైజిఎం సోమశేఖర్ తో సైలో బంకర్ ను పరిశీలించిన యూనియన్ నాయకులు వర్కర్స్ రక్షణే ప్రథమం అనే సింగరేణి నినాదాన్ని తుంగలో తొక్కి శైలో బంకర్ నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 400 కోట్ల వ్యయంతో నిర్మించిన శైలు బంకర్ రెండు సంవత్సరాలకి శిథిలావస్థకు చేరటం శోచనీయంగా ఉందని వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. సత్తుపల్లిలో నిర్మించిన శైలో బంకర్ కట్టడంపై విచారణ జరిపించి అక్రమార్కులను శిక్షించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ప్రసాద్,నరసింహారావు, బ్రాంచ్ కార్యదర్శిసముద్రాల సుధాకర్, కే.జీ.ఎం బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ






## పోస్టర్ ని ఆవిష్కరించిన తాహశీల్దార్ సాంబశివుడు,యస్ ఐ షాకీర్

కల్లూరు జూలై 23(ప్రజా జ్యోతి): ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జూలై 26, 27, 28 తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ఎక్స్పో పోస్టర్ ని మండల తాహశీల్దార్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం తాహశీల్దార్ పులి సాంబశివుడు,యస్ ఐ షేక్ షాకీర్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ కలిగిన కెమెరాలు అందుబాటులోకి రావడం ఫోటోగ్రఫీ వ్యవస్థలో పెను మార్పులు తధ్యమని, ఫోటోగ్రఫీనే జీవనాధారంగా జీవించే ఫోటోగ్రాఫర్లకు గొప్ప వరమని అన్నారు.మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త, కొత్త విషయాల పై పరిజ్ఞానం పెంపొందించుకొని కస్టమర్లను మెప్పించే విధంగా సేవలు అందించి,మీ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి సహాయపడే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రెల నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి హాజరు కావ్వాలని,అక్కడ ప్రదర్శించే విషయాలపై అవగాహన పెంపొందించుకొని మన వృత్తిలో నైపుణ్యత సాధించినప్పుడే మన మనుగుడ నిలబడుతుందని అన్నారు.నూతన ఒరవడికి నాంది పలకాలంటే ఫోటో ఎక్స్పో వేదిక అవ్వాలని కోరార ు.అత్యాధునిక టెక్నాలజీ కెమెరాల పనితీరుపై అవగాహన కలగాలంటే ప్రదర్శనకి తప్పనిసరిగా రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వం ్రావు,కార్యదర్శి రోజ్ వేణు,హబీబ్ బి.వి,కృష్ణ,వినోద్, రవి,వెంకట్, సలీం,రాంబాబు,అశోక్, రత్నం,వంశీ,శ్రీను,పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# హాస్టల్లో ఉండే చిన్నారులకు నాణ్యతలేని ఆహారం అందించడం కలచి వేసింది.





## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు: డాక్టర్ మట్టా దయానంద్.

పెనుబల్లి, జులై 23 (ప్రజాజ్యోతి): హాస్టల్లో ఉండి పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యతలేని నాసిరకం ఆహారాన్ని అందించడం మనసును తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం లంకపల్లి బిసి వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను మంగళవారం మట్టా దయానంద్ సందర్శించి విద్యార్థినీలతో మాట్లాడి తరగతి గదులను, వంట గదులను, ఆహారాన్ని తయారు చేయడానికి ఉపయోగించే కూరగాయలు, పప్పు దినుసులు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ఆహారాన్ని వండడానికి ఉపయోగించే నాణ్యత లేని నాసిరకం కూరగాయలు పప్పు దినుసులు చూసి తీవ్ర మనస్థాపం కలిగిందన్నారు. చికెన్, గుడ్డు మెనూ ప్రకారం అందించడం లేదని, చికెన్ గుడ్డు నెలలో సగం రోజులు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. ఉప్మా, పులిహోర, చారు నాసిరకంగా అందించడంతోపాటు పలుచటి మజ్జిగను పోస్తున్నట్లు తెలిపారు. పాఠశాల మెస్ కాంట్రాక్టర్ రాజుకు ఫోన్ చేసి మాట్లాడి, కాంట్రాక్టర్ రాజు ఆర్థిక స్వలాభం కోసం చిన్నారులకు నాణ్యతలేని ఆహారాన్ని అందించే విధానాన్ని జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఇటీవల సత్తుపల్లి ఎస్సీ బాలుర హాస్టల్ సందర్శించినప్పుడు ఇదేవిధంగా నాశరకంగా వంటలు ఆహార పదార్థాలు ఉండడంతో పాటు ఐదుగురు విద్యార్థులు హాజరవగా 70 మందికి హాజరు వేసిన సంఘటన మరువక ముందే మరో హాస్టల్లో ఇలాంటి సంఘటన జరగడం ప్రభుత్వ హాస్టళ్లపై విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలుగే అవకాశం ఉంది.

## ప్రభుత్వ హైస్కూల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టులకు ఉపాధ్యాయులు భర్తీ.

ముదిగొండ జూలై 23(ప్రజా జ్యోతి) : మండలపరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు న్యూలక్ష్మీపురం, యడవల్లిలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అజ్గర్ ఇటీవల కాలంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి రెండు హైస్కూలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టులకు డిప్యూటేషన్ ద్వారా ఉపాధ్యాయులను నియమించాలని విద్యాశాఖకు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.దీంతో హైస్కూల్స్ అప్గ్రేడ్ అయ్యాయని మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి తెలిపారు.న్యూలక్ష్మీపురం,యడవల్లి హైస్కూల్ లలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్,గణితం, సాంఘిక శాస్త్రం,ఫిజికల్ సైన్స్,హిందీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు,న్యూలక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ ఒక ప్రకటనలో అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు కోలేటి సూర్య ప్రకాష్ మృతి.

### నంబూరి దయాకర్ రెడ్డి సంతాపం



చింతకాని జులై 23 ప్రజా జ్యోతి : మండల పరిధిలో జగన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేరు ప్రకాష్ మృతి చెందారు ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నంబూరు దయాకర్ రెడ్డి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రతికున్నప్పుడు నిబద్ధతతో నిజాయితీగా అందరి మనల్ని పొందిన వ్యక్తి కోలేటి సూర్యప్రకాష్ అన్నారు జగన్నాధపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొంది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న వ్యక్తి అట్లాగే వైస్ ఎంపీపీగా కూడా రాణించారని చివరిగా సంతకాని సొసైటీ అధ్యక్షుడిగా పదవులు అనుభవించి మృతి చెందడం అనేది చాలా బాధాకరమైన విషయం అన్నారు అలాంటి మంచి మనిషి ప్రజల కోసమే సమాజంలో ఉండాలని ఆయన తెలిపారు మండలంలో ఒక మంచి నాయకుని కోల్పోయామని ఆయన గుర్తు చేశారు ఆయన మృతదేహానికి ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు కార్యక్రమంలో ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి లచ్చగూడెం గ్రామ మాజీ ఎంపీటీసీ కొప్పుల కొప్పుల గోవిందరావు యూత్ కాంగ్రెస్ నాయకుడు బందెల నాగార్జున కిలారి మనోహర్ బాబు కన్నెబోయిన సీతారామయ్య మందనపు శ్రీనివాస్ తదితరులు ఆయన ఆయన మృతదేహానికి ప్రగాఢ సంతాపం తెలిపారుతెలిపారు

## ఏఎస్సై దారెల్లి బాలస్వామికి ఎస్సైగా పదోన్నతి



బోనకల్, జూలై 23,ప్రజా జ్యోతి:మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దారెల్లి బాలస్వామి ఎస్సైగా పదోన్నతి పొందారు.పదోన్నతి పై ఎస్ఐ గా కొత్తగూడెం జిల్లాకు వెళున్నట్లు అయన తెలిపారు. గత 41 సంవత్సరాలుగా పోలీస్ విధుల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాలస్వామి స్వగ్రామం మండలానికి పక్కనే ఉన్న చింతకాని,తనకి పదోన్నతి కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి,జిల్లా పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.బాలస్వామి విధి నిర్వహణలో క్రమ శిక్షణాగ ఉంటూ పని చేసేవారని,ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..

**బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు :**

**మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు**



బోనకల్,జూలై 23,ప్రజాజ్యోతి:తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కిందినీ,కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నరేంద్ర మోడీ మొండి చేయి చూపించారనీ మండల కాంగ్రెస్ నాయకులు,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్‌కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలనీ ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు తమకు బాధలేదనీ సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటుమని అన్నారు.కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరమని అన్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ..తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదనీ ఎద్దేవా చేశారు.తెలంగాణ కు గాడిద గుడ్డే అన్న చందంగా కేటా యింపులు ఉన్నాయని కర్నాటి రామ కోటేశ్వరరావు కేంద్ర ప్రభు త్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రధాని మోదీకి ఆదాని,అంబానీల మీద ఉన్న ప్రేమ తెలంగాణా పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని బదులిచ్చారు.

## డాక్టర్ స్రవంతిని కలిసిన మండలం మహిళా సంఘ నాయకులు



బోనకల్, జూలై 23, ప్రజా జ్యోతి:మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల ఐద్వా కమిటీ డాక్టర్ స్రవంతిని మంగళవారం కలిసి ఆసుపత్రిలో సమస్యలను ఆమెతో చర్చించారు. గోవిందాపురం (ఎల్),మోటమర్రి గ్రామాలలో రెండవ ఏఎన్ఎం , స్వీపర్ లేకపోవటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన హాస్పటల్ నుండి వెనక ఉన్న పాత హాస్పటల్లోకి వెళ్లే దారి సరిగా లేకపోవటం వలన గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని, చుట్టూ ప్రహరీ గోడ సరిగా లేకపోవడం వలన కుక్కలు, పశువులు లోపలకి ప్రవేశిస్తున్నాయని, గ్యాస్ ట్రబుల్ సంబంధించిన మాత్రలు కొన్ని నెలల నుంచి అందుబాటులో లేకపోవటం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని డాక్టర్ స్రవంతిని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం బోనకల్ మండల నాయకురాలు బంధం వెంకటరాజ్యం,జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల రజని,గద్దె భూషమ్మ, చింతల రమణ, నాగేంద్రం ,లక్ష్మి ఉన్నారు.

## క్వారీ లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ సభ

**సభలో అదనపు కలెక్టర్, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ**




తిరుమలాయపాలెం, జూలై 23, ప్రజా జ్యోతి :తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో క్వారీ లీస్ పొందుటకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి, వీరందర్ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వీరు ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఎల్లారెడ్డి సర్వేనెంబర్లు 182, 183, 184, 186,లో గల విస్తీర్ణం 12, 20 ఎకరాలు గత కొన్ని ఏండ్లుగా సుబ్లేడు గ్రామ శివారులో గ్రానైట్ కోరి నిర్వహిస్తున్నారు. లీజు కాలపరిమితి పూర్తి అవ్వడంతో తిరిగి లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం ఏర్పాటు చేసినారు. మాజీ సర్పంచ్ పోలిపొంగు సంజీవయ్య మాట్లాడుతూ మా భూమి సర్వే నెంబర్లు 242 లో 0.20 కుంటల భూమి వారి కోరిలో కలిసిందని, వారు అట్టి భూమిని ఉపయోగించుకోవడానికి వీల్లేదని చెప్పారు. ఈసమావేశంలో తహాశీల్దారు పీవీ రామకృష్ణ, ఎస్సై గిరిధర్రెడ్డి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఎర్రుపాలెం, జూలై 23, ప్రజాజ్యోతి : మండలంలోని మీనవోలు గ్రామం నాలెడ్జి సెంటర్ లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. వ్యాపారం ఎక్కువ కాలం కొనసాగేలా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టి, విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. మహిళా సంఘాలచే మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తయారుచేసుకున్నామన్నారు. మహిళల కోసం మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పథకాల కార్యాచరణ చేపట్టామన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించి డిమాండ్, మార్కెటింగ్ కు సంబంధించి కార్యాచరణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మహిళా సంఘాలన్నీ ఒకేచోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం కాకుండా, ఆయా ప్రదేశాల డిమాండ్, మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడమే కాకుండా, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహకారంతో పరస్పర అవగాహనతో ఎలాంటి అపోహలకు తావులేకుండా చేపట్టినప్పుడే అద్భుతమైన విజయాన్ని చవిచూడగల్గుతామన్నారు. వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంభించాలనుకున్న మన సామర్థ్యం తోటివారి సహకారం నిజాయితీ గురించి స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకోగలిగే ధీమాతో మహిళా సంఘాలన్నీ సమన్వయంతో ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీలు, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల, బ్యూటీ పార్లర్ల తదితర అన్నిరకాల ఉపాధికల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో అభిప్రాయాలు, వారి అనుభవం, ఆలోచనలను కలెక్టర్ పంచుకున్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఎర్రుపాలెం లో ప్రస్తుతం నడుస్తున్న చిల్లింగ్ కేంద్రాన్ని భవనంలోకి మార్చడానికి, మిల్క్ సీలింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుకులతను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, డీఎల్డివో కె.కిషోర్, అడిషనల్ డిఆర్డీవో మహ్మద్ నూరుద్దీన్, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషాశారద, ఎంపిడిఓ సురేందర్, ఖమ్మం విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలు టి. సుహసిని, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, డిపిఎం, ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**

ఖమ్మం జూలై 23 ప్రజా జ్యోతి. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఖమ్మం నగర సమస్యలపై మెమోరాండం ఇచ్చారు. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ గుంటలుగా ఏర్పడ్డాయని, వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని, వెంటనే మరమ్మతు చేయాలని మరోవైపు కుక్కలు బెడద పందుల బెడద తీవ్రంగా ఉందని, కుక్కలు నగరంలో ప్రమాదకరంగా మారాయని, పిల్లలు, ప్రజలపై దాడి చేస్తున్నాయని, దీని కారణంగా అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని, కుక్కలను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలి పెట్టాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టాలని, కుక్కలు పట్టే వారిని పిలిపించాలని కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుద్ధ్యాన్ని పరిరక్షించాలని, వర్షాకాలం కారణంగా దోమ కాటుతో విష జ్వరాలు డెంగు, మలేరియా వచ్చే ప్రమాదం ఉన్నదని, దోమల నివారణకు చర్యలు ం చేపట్టాలని, డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మేమో రాండంఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు వై .విక్రం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు, మండల నాయకులు ఎస్ కే వి ఏ మీరా టూ టౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వార్షికోత్సవం



ఖమ్మం జిల్లా 23 ప్రజా జ్యోతి. : మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవం వేడుకను (టి జే ఏ) జిల్లా అధ్యక్షులు గంగారపు నాగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి టి జే ఏ జిల్లా నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఇలాంటి వార్షికోత్సవములు మునుముందు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. అసోసియేషన్ సభ్యులు కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో టి జే ఏ జిల్లా నాయకులు మతి రామకృష్ణ, పాలేపు రాము, కొదుమూరు జనార్దన్, మసన రమేష్, దోమల కిరణ్, లెనిన్ బాబు, ధరావత్ మధు కొల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై దళిత మేధావుల ఫోరం బాధ్యులు మండిపాటు

## ఐఏఎస్ సర్వీస్ నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలి

## దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### ప్రొఫెసర్ యంగల అమరయ్య



బోనకల్,జూలై 23,ప్రజా జ్యోతి: దివ్యాంగులకు అఖిల భారత సర్వీస్ ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్ తీసివేయాలన్న వివక్షపూరిత వ్యాఖ్యలు అర్ధరహితమని ఇటువంటి వ్యాఖ్యలు వల్ల దివ్యాంగుల మనోభావాలు దెబ్బతింటాయని భాద్యత కలిగిన ఒక ఐఏఎస్ అధికారిణి భావ ప్రకటన స్వేచ్ఛా ముసుగులో ఇలా వ్యాఖ్యలు చేయటం అమానవీయం అని విద్యావేత్త,దళిత మేధావుల ఫోరం బాద్యులు యంగల అమరయ్య అన్నారు,మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనేక దేశాలలో సివిల్ సర్వీస్ ఉద్యోగాలలో దివ్యాంగులకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఆధారంగా భారతదేశం కూడా దివ్యాంగులకు 4% రిజర్వేషన్ ను ఆర్టికల్ 16 ద్వారా వారిపట్ల వివక్ష లేకుండా కల్పించిన సమానత్వపు హక్కు అని,2016 లో భారత రాజ్యాంగ సవరణ ద్వారా అంగవైకల్యం ఉన్న వారికి కేంద్ర సర్వీస్ లో రిజర్వేషన్ కల్పించారన్నారు.భారత అత్యున్నత సర్వీసులైన ఇండియన్ సివిల్ సర్వీసు లో దివ్యాంగుల కోటాను రద్దు చేయాలంటూ ప్రముఖ ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ ఐఏఎస్ చేసిన వ్యాఖ్యలు శోచనీయం,ఒక బాధ్యతాయుతమైన ఐఏఎస్ అధికారిణిగా ఉన్న ఆమె వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. గతంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మంచి ఐఏఎస్ అధికారిణి గా పేరు ప్రఖ్యాతులు సాధించుకున్న స్మిత సబర్వాల్ ఐఏఎస్ అధికారిణి తన వ్యాఖ్యలతో తనకున్న అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పిం చిన హక్కులను ఎలాగా ప్రశ్నిస్తారం టూ దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ ఐఏఎస్ ను తక్షణ మే ఆమె విధుల నుండి తొలగించి ఆమె పైన విచారణ చేపట్టాలని అయన డిమాండ్ చేస్తున్నారు, రిజర్వేషన్ల పట్ల సరైన అవగాహన లేని వ్యక్తిని ఐఏఎస్ కు ఏ విధంగా ఎంపిక చేశారు అంటూ ఆయన ప్రశ్నించారు.

# కార్పొరేట్ లకు అనుకూలంగా బడ్జెట్ పోటు ప్రసాద్

# మధ్యతరగతి వారిని ని విస్మరించిన బడ్జెట్

## ఆర్థిక అంతరాలను మరింత పెంచే బడ్జెట్

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



ఖమ్మం జూలై 23 ప్రజా జ్యోతి. ఖమ్మం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మోడీ ఆలోచనలకు అర్థం పట్టేలా ఉంది. తప్ప ప్రజల వైపు నుంచి ఆలోచించి ప్రవేశపెట్టిన బడ్జెట్ లా లేదని సిపిఐ జిల్లా సమితి ఆరోపించింది. బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్పటిలాగానే సంసన్న వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు బడ్జెట్ కొమ్ము కాసింది తప్ప పేద, మధ్యతరగతి వర్గాలను పట్టించుకోలేదన్నారు. మధ్య తరగతి ఆశలను ఆడిఆశలు చేసిందని పేదల గురించి ఏ ప్రత్యేక పథకం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కనీస ఆలోచన చేయలేదని సంపన్నులను మరింత సంపన్నులను చేయడానికి ప్రయత్నించారు తప్ప పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తు ప్రమాదమన్న విషయాన్ని ఎనిపి విస్మరించిందని ప్రసాద్ తెలిపారు. యువత గురించి ఆలోచించలేదని యేటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని 2014లో చెప్పిన మోడీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికీ నూటికి 68 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడంతో పాటు దేశీయ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టినట్లుగానే వ్యవసాయ రంగంలో కూడా కార్పొరేట్లను ప్రోత్సహించేందుకు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రయత్నించిందన్నారు. నైపుణ్యాభివృద్ధికి కేటాయించిన సొమ్ము ఏ మూలకు సరిపోదని ఆయన తెలిపారు. ఏ వర్గాన్ని ఈ బడ్జెట్ సంతృప్తి పర్చలేకపోయిందని ప్రసాద్ తెలిపారు. సంపన్నులు కొనుగోలు చేసే వస్తువులకు జిఎస్టి రాయితీలు, ధరల తగ్గింపుకు అవకాశం కల్పించారని పేద, మధ్యతరగతి ప్రజలు వినియోగించే ఏ వస్తువు ధర తగ్గింపుకు ఈ బడ్జెట్ ప్రయత్నించలేదని ప్రసాద్ తెలిపారు. బడ్జెట్ మొత్తాన్ని ఆదా యపన్ను చెల్లించే వారు సంపన్న వర్గాల చుట్టూనే తిప్పారని అన్నిం టికి మించి తెలంగాణ రాష్ట్రం పట్ల అత్యంత వివక్ష ప్రదర్శించారని ఒక మాట లో చెప్పాలంటే తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరించినట్లుగా ఉందని ఆయన తెలిపారు. పాత అంకెల మార్చే తప్ప బడ్జెట్ లక్ష్యం మా త్రం పాతదేనని ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ప్రసాద్ తెలిపారు.

# నీటిని నిల్వ ఉంచకండి,దోమ కాటుకు గురి కాకండి

### యంపీడిఓ చంద్రశేఖర్,యం పీ టీ సీ కొండూరి కిరణ్

కల్లూరు జూలై 23(ప్రజా జ్యోతి) : గత పది రోజులుగా విపరీతమైన వర్షాల వల్ల ప్రజలు దోమలు,ఈగల వల్ల రోగాల బారిన పడకుండా పట్టణం లో శాంతినగర్ లోని ఈగల ,దోమల నివారణ కు మండల యం పీ డీ ఓ అధికారి చంద్రశేఖర్, స్థానిక యం పీ టీ సీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్ లు శాంతి నగర్ విధుల్లో మేజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది తో మురుగు కాలువలు టైర్లు, వంట పాత్రల్లో నీటిని నిల్వ ఉంచకూడదని,వారు ప్రజలకు తెలియ పరుస్తూ,కాలువల్లో కిమోపాస్ అనే ద్రవాన్ని స్ప్రే చేస్తూ వున్నారు.దీనివల్ల దోమలు గ్రుడ్డు పెట్టకుండా చనిపోవడానికి వారు ఈ విధమైన స్ప్రే చేస్తున్నారని వారు తెలిపారు.ఈ దోమ కాటువలన డెంగ్యూ, మలేరియా,డెంగ్యూ లాంటి వ్యాదులు వస్తాయని, అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యం పీ డీ ఓ అధికారి చంద్రశేఖర్,యం పీ టీ సీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యుద్ధ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలి




### ఆర్ఎం ఆఫీస్ వద్ద బాధిత కుటుంబాలు నిరసన

ఖమ్మం జూలై 23 ప్రజా జ్యోతి. :గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ TGSRTC లో ముఖ్యంగా ఖమ్మం రీజియన్ పరిధిలో కారుణ్య నియామక ప్రక్రియ చేపట్టడం లేదని బాధిత కుటుంబాలు ఈరోజు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మా యొక్క తల్లిదండ్రులు TGS RTC సంస్థలో పనిచేస్తూ విధుల్లో మరణించిన వారు మరియు అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ అయినవారు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడంలేదని కారుణ్య నియామకాలు చేపట్టకుండా మా బ్రతుకులతో చెలగాటమాడుతున్నారని ఎద్దేవా చేశారు గత పది సంవత్సరాలుగా కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఎటువంటి ప్రయోజనం లేదని వారు వాపోయారు బయట పని లేక కుటుంబాన్ని పోషించుకోలేక బ్రతికే అగమ్య గోచరంగా మారిందని ఖాళీలు లేవనే నెపంతో రీజినల్ మేనేజర్ గారు ఇన్ని సంవత్సరాలు ఆపటం సరికాదని ఔట్సోర్సింగ్ పద్ధతిలో అనేక మందిని రిక్రూట్ చేసుకుంటూ మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు తక్షణమే రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టి మా బతుకుల్లో వెలుగులు నింపాలని %=వీ% గారిని కలిసి వినతి పత్రం అందజేశారు మా సమస్యలు తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఆర్ఎం ఆఫీస్ ను ముట్టడి చేసి ప్రజాప్రతినిధుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కారుణ్య నియామక కుటుంబాల బాధ్యులు కారుణ్య నియామకం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు, విద్యార్థి ,యువజన సంఘం నాయకులు మస్తాన్, కోలా లక్ష్మీనారాయణ, ఉమాశంకర్, సర్వేందర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు జ్వరం వచ్చి ఎల్కేజీ విద్యార్థి దీక్షిత్ మృతి



తిరుమలాయపాలెం, జూలై 23, ప్రజా జ్యోతి :ఒకే ఒక్క రోజు జ్వ రం వచ్చి ఎల్కేజీ విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో గొలుసు ఉమేష్ మెకానిక్ కుమారుడైన గొలుసు అక్షిత్ ఆరు సంవత్సరాలు ఎల్కేజీ చదువుకుంటున్నాడు సోమవారం ఉదయం వరకు పిల్లలతో కేరింతలు కొడుతూ ఆటలు ఆడుకున్న బాలుడు ఒక్కసారిగా జ్వరం వచ్చి ఫిట్స్ రావడంతో వెంటనే తల్లిదండ్రులు ఖమ్మం నగరంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రిలో తీసుకువెళ్లి వైద్య చికిత్స చేయించగా బాబు ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉందని మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు అక్కడ వైద్యులు దీక్షిత్ ను పరిశీలించి బాబు చనిపోయాడని తెలిపారు ఐదు రోజుల క్రితమే దీక్షిత్ కు ఐదవ సంవత్సరం బర్త్డే వేడుకలు జరుపుకున్నారు అల్లరు ముద్దుగా ఆడుకుంటున్న బాలుడు దీక్షిత్ ఒక్కసారిగా జ్వరం గురి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్



తిరుమలాయపాలెం, జూలై 23, ప్రజా జ్యోతి :కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే తిరుమలయపాలెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్.నజీర్ అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

# రైతు పథకాలపై అవగాహన





### సత్తుపల్లి రూరల్ ఏడిఏ: యూ నరసింహారావు

పెనుబల్లి, జులై 24 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి రైతు వేదిక వద్ద పెనుబల్లి మండలం ఎఈఓ లకు సత్తుపల్లి రూరల్ ఏడిఏ నరసింహారావు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రైతు బీమా, పంట నమోదు, రుణమాఫీ పథకాలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏఈఓ లకు సూచనలు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన లేదా అనారోగ్యంతో మృతి చెందిన 59 సంవత్సరాల లోపు రైతులు రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏడాది జూన్ 28 లోపు కొత్త పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు సాధారణ లేదా ప్రమాదవశాస్తూ మరణిస్తే 5 లక్షల రూపాయలు భీమా కింద రైతు కుటుంబ నామిని సభ్యులకు వస్తాయని తెలిపారు. ఎవరైనా నామిని పేరును మార్చుకో తలిచినవారు తమ ఆధార్ కార్డ్ పాస్బుక్ నామ ని ఆధార్ కార్డు జిరాక్స్ లను ఆగస్టు 2వ తారీకు లోపు వారి గ్రామ పరిధిలోని ఏఈలకు సమర్పించి ఆన్లైన్ చేయించుకో వాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఖమ్మం కల్చరల్ జులై 23 ప్రజా జ్యోతి. ఖమ్మం నగరంలో మయూరి సెంటర్ అమరవీల స్తూపం వద్ద నిరుద్యోగ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్న పిలుపుమేరకు సమావేశమై ఉద్యమకారులు మాట్లాడారు . గత తెలంగాణ మలిదశ ఉద్యమంలో యావత్ తెలంగాణ వ్యాప్తంగా స్వ రాష్ట్ర సాధన కోసం కళాకారుల పాత్ర మరవలేనిదని అన్నారు . కాలికి గజ్జ కట్టి డప్పు సంకనేసుకుని పిల్ల పాపలను భార్యను వదిలి అనేక పట్టణాలలో పల్లెలలో ఆటపాటల ద్వారా దూం దాం చేసి ప్రజలను చైతన్య పరిచి మేల్కొల్పి తెలంగాణ ఉద్యమం వైపు పరుగులు పెట్టించినటువంటి వారు తెలంగాణ ఉద్యమ కళాకారులు . ముఖ్యంగా ప్రతి సభలలో , రాష్ట రోకల్లో , రైలు రోకల్లో వంట వార్పులో తెలంగాణ మార్చ్ అనే పిలుపులో ముఖ్యపాత్ర పోషించారు . తెలంగాణ ఏర్పడ్డాక కళాకారులను గుర్తించి గత ప్రభుత్వం 550 మందికి సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఇచ్చింది . కానీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమానికి ముఖ్యపాత్ర వహించింది ఖమ్మం జిల్లా కళాకారులు . ఇట్టి జిల్లాకు అన్ని జిల్లాల కంటే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు . కేవలం కొద్ది మందిని మాత్రమే గుర్తించి ఉద్యోగాలనుచ్చింది . నిజమేనా కళాకారులకు నిరాశ మిగిలింది . గత పది సంవత్సరాలు పాలించిన పాలకులకు మరియు ప్రభుత్వం వారికి ఎన్ని మాలు మా మొర విన్నవించుకున్నా మాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు . అందుకు గతంలో 10 సంవత్సరాలు ఉన్న ప్రతిపక్ష నాయకులకు కూడా మా కళాకారుల బాధలు గురించి విన్నవించావు . ఈనాటి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలకు మరియు ముఖ్యముగా ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేసినప్పుడు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . మా యందు దయవుంచి మన ప్రభుత్వం పాలనలో మిగిలిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇప్పించి మా కళాకారుల కుటుంబాలను ఆదుకొని తగిన న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గుడిపల్లి పుల్లారావు , ఆరెంపుల సతీష్ , పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ , పాతి కోటి నరసింహారావు , ఎస్.కె ఫక్రుద్దీన్ , పుల్లూరు రాము , నరాటి చంద్రమోహన్ , కొచ్చర్ల గురువయ్య , పెద్దపాక విజయ్ మరియు అనేకమంది నిరుద్యోగ ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు .

# సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్

### బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు



ఖమ్మం ప్రతినిధి జూల్కై 23 ప్రజా జ్యోతి. : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్ అని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అందరి మన్ననలూ అందుకుంటున్నారని వినోద్‌రావు అన్నారు. ఈ బడ్జెట్ లో కీలక రంగాలన్నిటికీ పెద్దపీట వేశారని, ముఖ్యంగా యువత కు స్కిల్ డెవలపెంట్, ఉద్యోగ అవకాశాలు పెంచటం, వ్యవసాయానికి పెద్ద పీట వెయ్యడం, వచ్చే 2 సంవత్సరాలలో కోటి మంది రైతులు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, 10000 బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్ నెలకోల్పోడానికి చర్యలు, టూరిజం, మౌళిక సదుపాయాలు కల్పన, స్థానిక పరిశ్రమలు, తయారీ రంగం అభివృద్ధి కి ఈ బడ్జెట్ ద్వారా చర్యలు తీసుకున్నారని అన్నారు. చిన్న తరహా వ్యాపారానికి రుణ సౌకర్యాలు పెంపు ఇవన్నీ దేశ ప్రజల సమగ్ర అభివృద్ధి కి దోహదం చేస్తుందని, వినోద్ రావు అన్నారు. తాను మెదక్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) చైర్మన్ గా ఉన్నపుడు రైతులకు బయో ఇన్‌పుట్స్ అందజేసిన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి పంచాయతీల వారీగా బయో ఇన్‌పుట్స్ రైతులకు అందజేసే చర్యలను బడ్జెట్ లో తీసుకొన్నందుకు నిర్మల సీతారామన్ కు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా కేంద్ర బడ్జెట్ ప్రగతిదాయకంగా, దీర్ఘకాలిక దృష్టితో రూపొందిందని అయన ప్రశంసించారు. రాబోయే మూడు దశాబ్దాలకు ఈ బడ్జెట్ రోడ్‌మ్యాప్ అందించిందని బీజేపీ నేత తాండ్ర వినోద్‌రావు అన్నారు. కీలకమైన ఉపాధి కల్పనపై బడ్జెట్ ప్రత్యేకంగా దృష్టిసారించడం అభినందనీయమని తాండ్ర వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సహజ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని కీర్తించారు. టూరిజం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, స్పేస్ వంటి భిన్న రంగాల ద్వారా ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించారని ఇది నిజంగా అభినందించ దగిన బడ్జెట్ అని హర్షం వెలిబుచ్చారు. నగరీకరణ, నూతన పారిశ్రామిక కారిడార్‌లు, గ్రోత్ సెంటర్లు వృద్ధికి కీలకంగా మారతాయని తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతికి రూ. 17,500 వరకూ పన్ను ఆదా అవడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు. దేశం అన్ని విధాలుగా వృద్ధి చెందితే పేద, మధ్యతరగతి వృద్ధి చెందుతుందని, దేశం ఎదిగితే మధ్యతరగతి కూడా ఎదుగుతుందని తాండ్ర పేర్కొన్నారు. అందుకే ఈ బడ్జెట్ ద్వారా దేశ వృద్ధికి ఊతమిస్తూ మధ్యతరగతికి ప్రయోజనం అందించే ప్రయత్నం జరిగిందని వివరించారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

### లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి.యం బంజర




పెనబల్లి, జులై 24 (ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి.యం బంజరు వారి ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం లో ఉన్నటువంటి తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల, గుట్టపాడు, మర్లకుంట, చింతగూడెం, కొత్త కారాయిగూడెం యుపియస్ ప్రైమరీ స్కూల్ నందు మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ గా అందించడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్స్ లయన్ మిట్టపల్లి జనార్ధన్, లయన్ యస్.కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, పాస్ట్ ప్రెసిడెంట్స్ లయన్ నాళ్ళ జయరాం, లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, క్లబ్ బాధ్యులు సుంకర సత్యనారాయణ, లయన్ బొగ్గారపు సుధాకరరావు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాలను ఆకస్మిక తనిఖీ చేసిన నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య





ఖమ్మం కార్పొరేషన్ జూలై 23 ప్రజా జ్యోతి. : మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య వైయస్సార్ నగర్ , తప్పొలగూడ , పాత మున్సిపల్ ఆఫీస్ లోని బస్తి దావకాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్తీ దవాఖానాల డాక్టర్లు ఏ టైం నుంచి ఏ టైం వరకు ఉంటున్నారని అక్కడికి వచ్చినటువంటి రోగులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానాలలో డెంగు కేసులు ఏమైనా వచ్చాయా అని డెంగు కేసులు వస్తే ట్రీట్మెంట్ ఎలా చేస్తారు, ఏమే టాబ్లెట్స్ ఇస్తారు, అనేది అక్కడ మెడికల్ ఆఫీసర్ ని వివరణ అడిగి తెలుసుకున్నారు. బస్తి దావకానాల్లో ఏమేమి సదుపాయాలు రోగులకు అందిస్తున్నారు, వారికి అందుబాటులో ఏమేమి మందులు ఉన్నాయి అనే దానిపై నిశితంగా పరిశీలించారు. రోజు టెస్ట్ లు చేస్తున్నారా! చేసినటువంటి టెస్ట్ శాంపిల్స్ తీసుకువెళ్లే వాహనం రోజు వస్తుందా!రోజుకి ఎన్ని టెస్టులు చేస్తున్నారు, రోజుకి ఎంతమంది రోగులని చూస్తున్నారు, రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా, ఎవరెవరికి ఏ మందులు ఇచ్చారనే రిజిస్టర్ కూడా మైంటైన్ చేస్తున్నారా లేదా అనేది అక్కడి మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి ఏమైనా వసతులు కావాలంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా రోటరీ నగర్ లో ఉన్నటువంటి జంతు సంరక్షణ కేంద్రాన్ని కూడా పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

# సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ఆపరేషన్స్ కోసం రంగంలోకి దిగిన చైనా ఇంజినీర్ల బృందం

### ఇంజనీర్ల రాకకు తీవ్రంగా కృషిచేసిన మంత్రి తుమ్మల

### నేడు పంప్ హౌస్ 2 పూసుగూడెం వద్ద మోటార్లను ట్రయల్ రన్ కు సిద్ధం చేస్తున్న చైనా ఇంజనీర్ల బృందం



ఖమ్మం ప్రతినిధి జులై 23 ప్రజా జ్యోతి. : సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులు జూలై 30వ తేదీ వరకు పూర్తి చేసి ఏన్కూర్ కెనాల్(18%వా%) ద్వార సాగు నీరు సరఫరా చేయుటకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే సీతారామ ప్రాజెక్టు నందు 3 పంపుహౌస్ నిర్మాణాలు పూర్తి చేశామని, అందులో %దీ.+% కొత్తూరు వద్ద గల మొదటి పంపుహౌస్ నందు మోటార్ ట్రయల్ రన్ తేది 27.06.2024 నాడు విజయవంతంగా పూర్తిచేశామని మంత్రి తెలిపారు. అలాగే పూసులగూడెం వద్ద గల 2వ పంపుహౌస్ లోని పంపులను జూలై 30వ తేదీన మరియు కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్ లోని పంపులను ఆగస్టు 9వ తేదీన ట్రయల్ రన్ చేసేలా పనులు కొనసాగుతున్నాయని తెలియజేశారు. అయితే 18%వా% డిస్ట్రిబ్యూటరి కెనాల్ వద్ద వారి గ్యాస్ పైపులైను కాలువను దాటుతున్నదని, కాబట్టి గ్యాస్ పైపులైను క్రాసింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీతో పాటు ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీలను కోరినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ కు సంబంధించి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారులు, ఉపగుత్తేదారులు చైనాకు చెందిన సాంకేతిక సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం చెల్లింపులు చెయ్యకపోవడం వలన గత రెండు సంవత్సరాలలో ఒక్కసారి కూడా సందర్శన చేయలేదు. దానితో మంత్రి ఈ విషయాన్ని సెక్రటరీ ఇరిగేషన్ రాహుల్ బొజ్జ కి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉత్పల్ కి మరియు విదేశీ మంత్రిత్వ శాఖకు, చైనా సాంకేతిక బృందానికి విసా మంజూరి కోసం ఇరు దేశాలకు చెందిన ఎంబసి అధికారులతో రెండు నెలల నుండి నిరంతరం సమన్వయం చేసుకుంటు వారికి వీసా అనుమతులు ఇప్పించేలా చర్యలు తీసుకోవడంతో, ఇప్పటికి ఆ బృందాలు ప్రాజెక్ట్ కు వచ్చి ప్రత్యక్షముగా పర్యవేక్షిస్తున్నారు. అనుకున్న ప్రకారం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో పంపుహౌస్ లతో పాటు, వైరా లింక్ కెనాల్ పనులు త్వరితతిన పూర్తి చేసి ఈ వానాకాలంలో వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు లిఫ్ట్ చేసి సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తయ్యేలా నిధులు కేటాయించిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. ఆగస్టు మాసంలో గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీనిని ఆరంభించేందుకు నిర్విరామంగా కృషిచేస్తున్నామన్నారు.

అదేవిధంగా చైనా సాంకేతిక నిపుణులు బృందం వీసాల కోసం కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మరియు ఇతర అధికారులకు కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు.

## వంద పడకల ఆసుపత్రి కి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

తిరుమలాయపాలెం, జూలై 23, ప్రజా జ్యోతి :తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ని తిరుమలాయపాలెం లోనే కొనసాగించి పనులు ప్రారంభించాలని కోరుతూ మంగళవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 35 పడకల ఆసుపత్రి ముందు రిలే నిరాహార దీక్షలు లను మహిళా సంఘం ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ ప్రారంభించారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టులో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను తిరుమలాయపాలెం లోనే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని కోరుతూ సిపిఎం ప్రజాపంద మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిరాహార దీక్షను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ అఖిలపక్షాల పోరాట ఫలితంగా మంజూరైన వంద పడకల హాస్పటలను కూసుమంచి తీసపోవాలని ఆలోచన చేయటాన్ని నిరసిస్తూ వంద పడకల హాస్పటల్ పనులు ప్రారంభించాలని కూసుమంచి తీసుకుపోయే ఆలోచనను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డాక్టర్ల కౌన్సిలింగ్ తిరుమలయపాలెం హాస్పిటల్ ఆప్షన్లో ఆగుపడకపోవడం వల్ల ఇక్కడ డాక్టర్లు అందరూ కూడా వేరే ప్రదేశాలకు వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి డాక్టర్లందరూ ఇక్కడే ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు ఈ యొక్క దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని ప్రసంగించారు శివరామకృష్ణ మాట్లాడుతూ 100 పడకల హాస్పటల్ ఇక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కి చెప్పి తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికైనా వంద పడకల ఆసుపత్రి తరలించే ఆలోచన విరమించుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమం నిర్విస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు సామాజిక ఆరోగ్య కేంద్ర%శీ% 100పడకల ఆసుపత్రిని మండల ప్రజల కళ్ళగంతలు కట్టి తరలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఎస్ పి, ఎం ఆర్ ఎస్ పి, బి ఆర్ ఎస్, డి.ఎస్.పి నాయకుల వినూత్న నిరసనతిరుమలాయపాలెం మండలం కేంద్రం లో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నటువంటి సిబ్బందిని ఇక్కడి నుండి పాలేరు నియోజకవర్గం కూసుమంచి కి తరలిస్తున్నారు ఈ విషయంలో బి ఎస్





పి ఎం ఆర్ ఎస్ పి బి ఆర్ ఎస్ డి.ఎస్.పి అఖిలపక్ష పార్టీ నాయకులు కళ్ళకి గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ, బీఎస్పీ నాయకులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ మాట్లాడుతూ దళిత బహుజన జనాభా అధికంగా ఉన్నది నియోజకవర్గంలోనే పెద్ద మండలం మరి ఇటువంటి మండలంలో ఆరోగ్యపరంగా అన్ని సౌకర్యాలతో వసతులతో మంచి వైద్యం అందిస్తున్నటువంటి సిబ్బందిని, ఫర్నిచర్ వంద పడకల హాస్పిటల్ ని 35 పడకల ఆసుపత్రి గా మార్చి సిబ్బందిని తగ్గించటం జరుగుతుంది. ఇది చాలా బాధాకరం, అనైతిక చర్య,దీనికి ఈ మండలంలోని కాంగ్రెస్ పార్టీ పెద్ద తలకాయలు కూడా మౌనం వహించటం ఇంకా బాధాకరం , కావున మండల కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి పెద్ద తలకాయ నాయకుల అందరూ మంత్రి దృష్టికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసి , ఇక్కడే 100 పడకల హాస్పిటల్ ను కొనసాగేలా చర్చలు మంత్రి తో జరపాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం. లేని పక్ష%శీ% లో రాబోవు స్థానిక సంస్థల లో ఇదే మా ఎజెండా అవుతుంది, మంత్రి పొంగులేటి పునరాలోచన చేయాలి. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అలివేలుకు వినతి పత్రం అందజేశారు ఈ యొక్క కార్యక్రమాలలో పప్పుల ఉపేందర్, దొండేటి నిర్మలరావు, ఇప్పుల పుష్పవతి, తుళ్లూరి నాగేశ్వరరావు, దొడ్డ లింగస్వామి, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్, కొమ్ము శంకర్, దొడ్డ లింగస్వామి, నాగేశ్వరావు, పర్వత నాగులు, ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ, నెరుసుల వెంకటేష్, బి ఎస్ పి అధ్యక్షుడు మట్టే నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు పగిడిపల్లి బాబు, బి ఎస్ పి నాయకులు నల్ల గట్టు శంకర్, డి.ఎస్.పి మండల నాయకులు కొమ్ము నితీష్, బి ఆర్ ఎస్ నాయకులు గుగ్గిళ్ళ అశోక్, పాల్గొన్నారు.